క్లుప్తంగా

సీఎం సహాయనిధి పేదలకు వరం



ఊర్కొండ: సీఎం సహాయనిధి పేదలకు వరంగా మారిందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వెంకటయ్యగౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో వివిధ గ్రామాలకు చెందిన 13 మంది లబ్ధిదారులకు రూ.3.02 లక్షల విలువ గల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి సహకారంతో చెక్కులు మంజూరు అయినట్లు ఆయన పేర్కొన్నారు. జిల్లా అధికార ప్రతినిధి వీరాస్వామి మాదిగ, దార బంగారయ్య, యాదయ్య, సంతోష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

బుద్ధదేవ్ భట్టాచార్యకు నివాళి



నాగర్‌కర్నూల్‌రూరల్: పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్య మృతి తీరని లోటని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్ శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో భట్టాచార్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం శ్రీనివాసులు మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో భూసంస్కరణలు అమలు పరిచి భూమిలేని పేదలందరికి భూమిని పంచారని గుర్తుచేశారు. సామాజిక రుగ్మతలు నిర్మూలనకు ఎంతో కృషి చేశారన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఆంజనేయులు, రైతు సంఘం నాయకులు ఎం శ్రీనివాసులు, బాల్‌రెడ్డి, శివవర్మ, పాదిల రామయ్య, వెంకటేష్, మధు, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌చార్జ్ ఎంఈఓగా బాధ్యతల స్వీకరణ



వెల్దండ: మండలంలోని పెద్దాపూర్ ఉన్నత పాఠశాలకు చెందిన జీహెచ్‌ఎం చంద్రుడు శుక్రవారం ఇన్‌చార్జ్ ఎంఈఓగా బాధ్యతలను స్వీకరించారు. గతంలో విధులు నిర్వర్తిస్తున్న ఎంఈఓ శంకర్‌నాయక్ కల్వకుర్తి ఎంఈఓగా బదిలీపై వెళ్లారు.

అందుబాటులో యూరియా



లింగాల: వానాకాలంలో సాగు చేసిన మొక్కజొన్న పంటలకు యూరియా అందుబాటులో ఉందని ఏఓ నాగార్జునరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని సింగిల్‌విండో గోదాంలో నిల్వ ఉన్న యూరియా నిల్వలను శుక్రవారం ఏఓ పరిశీలించారు. వానాకాలంలో 12,650 ఎకరాలలో మొక్కజొన్న సాగు చేశారని పేర్కొన్నారు. 80 టన్నుల యూరియా విక్రయానికి సిద్ధంగా ఉందని, కావల్సిన రైతులు పట్టాదార్ పాసు పుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలను తీసుకొచ్చి కొనుగోలు చేయాలని కోరారు. కార్యక్రమంలో పీఏసీఎస్ సీఈఓ పాండు, రైతులు పాల్గొన్నారు.

నాగుల పంచమి వేడుకలు



మన్ననూర్: స్థానిక వేణుగోపాలస్వామి ఆలయం ప్రాంగణంలో నాగుల పంచమి పురస్కరించుకొని శుక్రవారం వేద పండితులు నర్సింహ్మాచారి సమక్షంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం వెనుక భాగంలో ఉన్న పుట్ట వద్ద భక్తులు కుంకుమార్చనలు, పుట్టలో పాలు పోసి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. వెంకటరమణ, శేఖర్, జగతయ్య, సంబు శోభ, సరస్వతి, సరిత, ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

నేడు బీజేపీ మండల కార్యవర్గ సమావేశం

ఉప్పునుంతల: మండల కేంద్రంలో బీజేపీ మండల కార్యవర్గ సమావేశాన్ని శనివారం మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహిస్తునట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు వావిలాల రమేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కట్టా సుధాకర్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు నరేందర్‌రావు, రాఘవేందర్‌గౌడ్ హాజరవుతారని పేర్కొన్నారు.



అచ్చంపేట పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ



కల్వకుర్తి మండలం తర్నికల్ తండాలో..



తెలకపల్లి ఆలేరులో..



ఊర్కొండపేట జెడ్పీహెచ్‌ఎస్ ఆవరణంలో



తాడూరు మండలం గోవిందాయిపల్లిలో..

పర్యావరణాన్ని కాపాడుకుందాం

నాగర్‌కర్నూల్: పర్యావరణ పరిరక్షణకు అందరు పాటుపడాలని ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి కోరారు. స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమం ముగింపు సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రాల్లో 18వ వార్డులో మహిళలతో కలిసి ఎమ్మెల్యే మొక్కలు నాటి మాట్లాడారు. చెట్లు ఉంటేనే మానవ మనుగడ సాధ్యమన్నారు. అనంతరం వార్డులో వేసిన రెండు బోర్లను ప్రారంభించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు జక్క రాజు, సునేంద్ర, కావలి శ్రీను, నిజాం, సుల్తాన్, పద్మమ్మ, బచ్చన్న యాదవ్, నాయకులు బాదం నరేందర్, హరీష్ గౌడ్, కొండ నాగేష్, పాపమ్మ, కాలనీ వాసులు పాల్గొన్నారు.

కొల్లాపూర్: పట్టణంలో అటవీ శాఖ అధికారులు ర్యాలీ నిర్వహించారు. గాంధీహైస్కూల్‌లో ఫారెస్టు రేంజర్ చంద్రశేఖర్, కేజీబీవీ పాఠశాలలో మున్సిపల్ చైర్‌పర్సన్ మేకల రమ్యనాగరాజు మొక్కలు నాటారు. సెక్షన్ ఆఫీసర్ ముజీబ్‌ఘోరీ, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసన్, వైస్ చైర్‌పర్సన్ మహిమూదాబేగం, కౌన్సిలర్లు రహీంపాషా, నయూమ్, డాక్టర్ రాముడు, అటవీ సిబ్బంది శివ, బయ్యన్న, జయరాజ్, మంజుల, శ్రీను, నీలేష్, కిరణ్, లక్ష్మయ్య, నవీన్ తదితరులున్నారు.

కల్వకుర్తి: మున్సిపాలిటీ పరిధిలోని తిమ్మరాశిపల్లి వార్డులో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఈత మొక్కలు నాటారు. అదేవిధంగా పట్టణంలోని సీహెచ్‌సీలో ఎమ్మెల్యే మున్సిపల్ చైర్మన్ సత్యంతో కలిసి మొక్కలు నాటి వాటికి నీరు పోశారు. కార్యక్రమంలో పీసీబీ బోర్డు మెంబర్ బాలాజీసింగ్, మున్సిపల్ వైస్ చైర్మన్ షాహెద్, కమిషనర్ ఆశ్రిత్ కుమార్, ఎక్సైజ్ శాఖ అధికారులు, మున్సిపల్ సిబ్బంది, ఆసుపత్రి వైద్యులు పాల్గొన్నారు.

అచ్చంపేట: పట్టణంలోని జీఎస్‌ఎన్ బీఈడీ కళాశాల నుంచి అంబేడ్కర్ చౌరస్తా వరకు నిర్వహించిన త్రీ కె రన్‌లో ఎమ్మెల్యే వంశీకృష్ణ పాల్గొన్నారు. మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్, కౌన్సిలర్లు గౌరిశంకర్, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్‌ఎస్‌యూఐ యువత, పాల్గొన్నారు.

కల్వకుర్తిరూరల్: స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మండలంలోని తర్నికల్ తండా గ్రామపంచాయతీలో వనమహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ శ్రీనునాయక్ మొక్కలు నాటారు. ఎంపీడీఓ వెంకట్రాములు, ఏపీఓ రాజు, ఈసీ చందన, గ్రామస్తులు పాల్గొన్నారు.

తెలకపల్లి: మండలంలోని ఆలేరు, బొప్పల్లి, వట్టిపల్లి, గోలగుండం, బోరబండతండా, పెద్దూరు, గట్టునెల్లికుదురు తదితర గ్రామాలను మండల ప్రత్యేకాధికారి రాంలాల్ సందర్శించారు. ఆయా గ్రామాలలో మొక్కలు నాటారు. పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఎంపీడీఓ కృష్ణయ్య, ఎంపీఓ లింగయ్య, ఆయా గ్రామాలలోని పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్‌ఎంలు, అంగన్‌వాడీ, ఆశాకార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ఆవరణలో మండల ప్రత్యేకాధికారి భూపాల్‌రెడ్డి ఔషధ మొక్కలు నాటి పర్యావరణంపై అవగాహన కల్పించారు. ఎంపీడీఓ నాగేందర్, ఏపీఓ మంజుల, హెచ్‌ఎం శ్రీనివాస్‌రెడ్డి, సీఆర్‌పీలు రమేశ్‌రెడ్డి, ఈశ్వర్, కార్యదర్శి నాగశేషి పాల్గొన్నారు.

అమ్రాబాద్: పదర మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్, జోత్యనాయక్‌తండా, రాయలగండి బాలికల కేజీబీవీని ఎంపీడీఓ వెంకటయ్య సందర్శించి మొక్కలు నాటారు. ఆయనవెంట ఏపీఎం ఈశ్వర్, ఏపీఓ వెంకటయ్య, ఎస్ఓ ఉమాదేవి ఉన్నారు.

లింగాల: మండలంలోని సూరాపూర్, అప్పాయపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో స్వచ్ఛదనం-పచ్ఛదనం కార్యక్రమం నిర్వహించారు. రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటారు. ఎంపీడీఓ ఆంజనేయులు, ఎంపీఓ చంద్రశేఖర్, ఏపీఓ ఇమాంఅలీ, హెచ్‌ఎం అరవిందు, ఎఫ్ఏ వెంకటేష్, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

తాడూరు: మండలంలోని ఎట్టిదారిపల్లి, గోవిందాయిపల్లి గ్రామాల్లో ఎంపీడీఓ జ్యోతిపరోసియా పర్యటించారు.

చారకొండ: మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో డాక్టర్ మంజుభార్గవితో కలిసి ఎంపీడీఓ ఇసాక్ హస్సేన్ మొక్కలు నాటారు. జేపల్లిలో స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమంపై కార్యదర్శి మల్లేష్ అవగాహన కల్పించారు. ఎంపీఓ వెంకటేష్, సీహెచ్‌ఓ శేఖర్‌రెడ్డి, అధికారులు, తదితరులు ఉన్నారు.

ఉప్పునుంతల: మండల కేంద్రంలో మండల స్పెషలాఫీసర్ నాగేందర్, పెద్దాపూర్‌లో తహసీల్దార్ సునీతలు హాజరయ్యారు. ఎంపీడీఓ మోహన్‌లాల్, ఈజీఎస్ ఏపీఓ సుదర్శన్‌గౌడ్, నాయకులు కార్యదర్శి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

ఊర్కొండ: ఊర్కొండ పేట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఇన్‌చార్జ్ ఎంపీడీఓ లక్ష్మణ్ మొక్కలు నాటారు. ఏపీఓ నర్సింహులు, కార్యదర్శి ఇబ్రహీం, హెచ్‌ఎం మురళీమోహన్ గౌడ్, ఉపాధ్యాయులు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

వెల్దండ: మండలంలోని పలు గ్రామాల్లో ఎంపీడీఓ సత్యపాల్‌రెడ్డి మొక్కలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీఓ లక్ష్మణ్, కార్యదర్శులు, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



నాగర్‌కర్నూల్‌లో మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి



లింగాల మండలం సూరాపూర్‌లో..



కొల్లాపూర్ కేజీబీవీ పాఠశాలలో..



చారకొండలో..



పెద్దకొత్తపల్లిలో..

పాసుపుస్తకాన్ని ప్రామాణికంగా తీసుకోవాలి

కొల్లాపూర్: రైతు రుణమాఫీ విషయంలో పట్టాదారు పాసుపుస్తకాన్ని ప్రామాణికంగా పాటించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు బాల్‌నర్సింహా ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం పట్టణంలోని కేఎల్‌ఐ అతిథిగృహంలో సీపీఐ మండల కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుణమాఫీకి రేషన్‌కార్డును ప్రామాణికంగా తీసుకోవడం సరైంది కాదన్నారు. రైతుబంధు డబ్బుల చెల్లింపులో ఆలస్యం కారణంగా రైతులు ఇబ్బందులు పడుతున్నారని, రైతుభరోసాను వెంటనే అమల్లోకి తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులు పోటీలో ఉండేందుకు సన్నద్ధం కావాలన్నారు. సమావేశంలో మండల కార్యదర్శి తుమ్మల శివుడు, జిల్లా సమితి సభ్యులు గుర్రం కురుమయ్య, పట్టణ కార్యదర్శి యూసూఫ్, నాయకులు జంగం శివుడు, శంకర్, తిరుపతి, వెంకటమ్మ, అలివేల తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న బాల్‌నర్సింహా

భక్తిశ్రద్ధలతో కుంకుమార్చన



కల్వకుర్తిరూరల్: తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో మండలంలోని జిల్లెల్ల ఆంజనేయ స్వామి దేవస్థానంలో శుక్రవారం కుంకుమార్చన భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ కమిటీ కోఆర్డినేటర్ రామాచారి, మాజీ సర్పంచ్ రాములు, ఆలయ చైర్మన్ రవిగౌడ్, రంగారెడ్డి, చిన్నయ్య గౌడ్, శ్రీశైలం, నిరూప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం



దారారంలో పాల్గొన్న గిరిజన నాయకులు

లింగాల: మండలంలోని దారారం, అప్పాయపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాలలో శుక్రవారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దారారంలోని ఏకలవ్యుడి విగ్రహం ఎదుట గిరిజన నాయకులు సంబరాలలో పాల్గొన్నారు. ఆదివాసీ దినోత్సవంపై ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉల్లంగొండ్ల రాజు, మాజీ సర్పంచ్ మల్లయ్య, గిరిజన నాయకులు మల్లేష్, జయన్న, శ్రీశైలం, నరసింహ్మ, వెంకటేష్, శ్రీను, వెంకటయ్య, కాశన్న, ఉస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

తపాలా సేవలు వినియోగించుకోవాలి



పెద్దకొత్తపల్లి: తపాలా సేవలను వినియోగించుకోవాలని బీపీఎం సృజనానాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని చంద్రకల్‌లో తపాలా శాఖ ఆధ్వర్యంలో సంక్షేమ పథకాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.525 లు చెల్లిస్తే రూ.10 లక్షల వరకు బీమా వర్తిస్తుందని పేర్కొన్నారు. 18 సంవత్సరాలు పైబడిన వారు 65 సంవత్సరాల లోపు వారు అర్హులని వివరించారు. కార్యక్రమంలో మహ్మద్‌ఖాన్, జగన్, శ్రీనివాస్‌రెడ్డి, విష్ణుచారీ పాల్గొన్నారు.

వైభవంగా కల్యాణోత్సవం



తెలకపల్లి: మండల కేంద్రంలోని భ్రమరాంభికాదేవి ఆలయ శుక్రవారం 4వ వార్షికోత్సవం నిర్వహించారు. భ్రమరాంభికాదేవి మల్లికార్జున స్వామివార్ల కల్యాణోత్సవం వైభవంగా కొనసాగింది. దేవతా మూర్తులకు అభిషేకాలతో పాటు వడిబియ్యం పోశారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నదానం చేశారు.

బంగారు మైసమ్మతల్లికి ప్రత్యేక పూజలు



కల్వకుర్తిరూరల్: మండలంలోని మార్చాల గ్రామ పంచాయతీ పరిధి కాటన్‌మిల్లు సమీపంలో వెలిసిన బంగారు మైసమ్మతల్లి దేవాలయంలో అమ్మవారికి శుక్రవారం మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యేను సన్మానించారు. మాజీ వైస్ ఎంపీపీ గోవర్దన్, మాజీ మార్కెట్ చైర్మన్ విజయ్‌గౌడ్, ఆలయ చైర్మన్ పుల్లారెడ్డి, మదన్‌మోహన్‌రావు, వెంకట్‌రెడ్డి, బాలయ్య, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

గుంపుమేస్త్రీ నుంచి తప్పించుకుని..

నాగర్‌కర్నూల్ క్రైం: బిజినేపల్లి మండలం వట్టెం చెందిన భార్యాభర్తలు రాముడు, ఎల్లమ్మలు ఓ గుంపు మేస్త్రి వద్ద ఎనిమిది నెలల నుంచి కర్ణాటకలో పనిచేస్తున్నారు. వారి నాలుగేళ్ల కుమారుడిని శ్రీపురంలో ఉన్న అమ్మమ్మ వద్ద వదిలి వెళ్లారు. వారం రోజుల కిందట బాలుడికి తీవ్ర జ్వరం రావడంతో తండ్రి రాముడు శ్రీపురం గ్రామానికి శుక్రవారం వచ్చాడు. ఇదిలా ఉండగా ఎనిమిది నెలల నుంచి భార్యాభర్తలు గుంపు మేస్త్రి వద్ద బందీలుగా ఉన్నట్లు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. ఈ విషయమై నాగర్‌కర్నూల్ ఎస్ఐ గోవర్ధన్‌ను వివరణ కోరగా రాముడి భార్య ఎల్లమ్మను ఫోన్‌లో సంప్రదించి వివరాలు తెలుసుకోగా గుంపు మేస్త్రీ వద్ద పని కోసమే వచ్చామని బందీలుగా లేమని ఆమె తెలిపింది.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



సాతాపూర్‌లో ఆర్థికసాయం అందజేస్తున్న యువకులు



వెల్దండలో ఆర్థికసాయం అందజేస్తున్న మాజీ వైస్ ఎంపీపీ వెంకటయ్యగౌడ్

పెద్దకొత్తపల్లి: సాతాపూర్ గ్రామానికి చెందిన సత్యనారాయణ అనారోగ్యంతో మృతి చెందాడు. బాధిత కుటుంబానికి సాతాపూర్ క్రికెట్ జట్టు, యువకులు రూ.35 వేలు పోగు చేసి మృతుడి భార్య కిష్టమ్మకు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాజేశ్వర్ రావు, యాదవ సంఘం నాయకులు భీరయ్య, శేఖర్, మధుచారి, విజయ్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

వెల్దండ: మండలంలోని రావిచెట్టుబావితండాకు చెందిన రాత్లవత్ కిరణ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. శుక్రవారం బాధిత కుటుంబాన్ని మాజీ వైస్ ఎంపీపీ వెంకటయ్యగౌడ్ పరామర్శించి రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. అదే విధంగా మండలంలోని బొల్లిగుట్టతండాలో వద్యావత్ జీవులు మృతి చెందాడు. బాధిత కుటుంబసభ్యులకు రూ.5 వేలు అందజేశారు. బీఆర్‌ఎస్ నాయకులు మధుసూదన్‌రెడ్డి, అశోక్, ధన్‌సింగ్, శ్రీను తదితరులు ఉన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



చారకొండలో వినతిపత్రం అందిస్తున్న కార్మికులు

చారకొండ: గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా నాయకులు బండపల్లి బాలస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయం ఎదుట పంచాయతీ కార్మికులతో కలిసి ధర్నా చేపట్టారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయంలో సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. పెండింగ్‌లో ఉన్న వేతనాలు మంజూరు చేయాలని కోరారు. శేఖర్, యాదయ్య, రాములు, గెల్వయ్య, మల్లయ్య, కృష్ణయ్య, కవిత, తదితరులు పాల్గొన్నారు.

తాడూరు: హామీలను అమలు చేయాలని, పెండింగ్ ఉన్న ఏడు నెలల జీతాలు చెల్లించాలని కేవీపీఎస్ ఆధ్వర్యంలో తహసీల్దార్ ప్రమీల, ఎంపీఓ బ్రహ్మచారికి వినతిపత్రం అందజేశారు. ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కాశన్న మాట్లాడుతూ మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు బాలయ్య, సుబ్బయ్య, పరశురాములు, ఖైరత్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బోనాలు



కల్వకుర్తిరూరల్: మండలంలోని మార్చాలలో శుక్రవారం భక్తి శ్రద్ధలతో బోనాల పండుగ నిర్వహించారు. ఆలయాన్ని మామిడి, వేప తోరణాలతో అలంకరించారు. పోతురాజుల విన్యాసాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి బంగారుమైసమ్మ తల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీజేపీ నాయకులు బండెల రామచంద్రారెడ్డి శేఖర్‌రెడ్డి, రాంభూపాల్‌రెడ్డి తదితరులు ఉత్సవాల్లో పాల్గొన్నారు.

విద్యార్థులకు టై, బెల్టుల వితరణ

పాన్‌గల్: మండలంలోని కదిరెపాడు మండల పరిషత్, ఉన్నత పాఠశాల విద్యార్థులకు జీహెచ్‌ఎం కృష్ణ ఆధ్వర్యంలో టై, బెల్టులు, షూస్ వెంకటేశ్వర్‌రెడ్డి దంపతులు, సతీష్‌కుమార్ శుక్రవారం విద్యార్థులకు అందజేశారు. జీహెచ్‌ఎంల సంఘం జిల్లా అధ్యక్షుడు మద్దిలేటి, గణేష్, చంద్రశేఖర్ గ్రామస్తులు పాల్గొన్నారు.